Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# రాయలసీమ జిల్లాలు



## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**-జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్**



**కడప సూర్య వాస్తవం:** జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ తో పాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి

**- ఎం అంబికా లక్ష్మీనారాయణ**

**- ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన అనంతపురం ఎంపీ**



**అనంతపురం సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ సందర్శించగా, జేఎన్టీయూ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రాంగణంలో ఎంపీకి ఉపకులపతి, ఆచార్య ఎస్.ఎ.కోరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 2018లో యూనివర్శిటీ స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అభివృద్ధిపై ఎంపీ తీవ్ర ఆసక్తిని కనబరిచారు.

మిగతా 2లో

## సంక్షోభంలో సంక్షేమం...

**- సమస్యల దిబ్బగా బీసీ వసతి గృహాలు**

**- 9 నెలలుగా అందని మెస్ కాస్మోటిక్ బిల్లులు...**

**- అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్న హాస్టల్ వార్డెన్ లు**



**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం:** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన వసతి భోజన సదుపాయం కల్పించాల్సిన బిసీ సంక్షేమ శాఖ సంక్షోభంలో కూరుకుపోయింది. జిల్లా వ్యాప్తంగా 58 బిసి హాస్టల్లలో 7870 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మెరుగైన మెనూను అమలు చేస్తోంది. మెనూ ఘనంగా ఉన్న.. బిల్లుల చెల్లింపు మాత్రం అధ్వానంగా ఉంది. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి డివిజన్ కు సంబంధించి 9 నెలల మెస్ బిల్లులు విడుదల కావాల్సి ఉంది. అదేవిధంగా అనంతపురం డివిజన్ పరిధిలో 7 నెలలు, కళ్యాణ్ దుర్గం పరిధిలో 8 నెలల మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు విడుదల కావాల్సి ఉంది. ఈ లెక్కన ప్రీ మెట్రిక్ హాస్టల్స్కు అక్షరాల రెండు కోట్ల మూడు లక్షల 88 వేల 466 రూపాయలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు ఒక కోటి, 11 వేల 735 రూపాయలు మొత్తం 4 కోట్ల రూపాయల బకాయి రావాల్సి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉండడంతో హాస్టల్ వార్డెన్ లో మెనూ పాటించేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తుంది. అధిక వడ్డీలకు అప్పులు చేసి వార్డెన్లు మెనూ అందిస్తున్నారు. ఇక వసతిగృహాల పటిష్టత విషయానికొస్తే అనేక వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పై పెచ్చులు ఊడుతూ విద్యార్థులపై పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయడంతో పాటు సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించింది

**-కూటమి ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటుంది**

**-మంత్రి దుర్గేష్**



**కడప సూర్య వాస్తవం:** ఘనంగా ప్రజాప్రతినిధులకు బలిజ సంఘాల ఆత్మీయ సత్కారం చేశారు. నంద్యాల బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్లో మంత్రులకు బలిజ సామాజిక వర్గ ప్రజాప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు, నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణమండపం కమిటీ అధ్యక్షులు వర్ధంశెట్టి రాజారాం, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నంద్యాల బలిజ సంఘాల కళ్యాణమండపం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్, శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి చెన్నం శెట్టి రామచంద్రయ్య తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చే దిశలో అడుగులు వేయడం మొదలు పెట్టిందని, ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్లను జూలై నుండి పెంచి ఇవ్వడం మొదలు పెట్టడం జరిగిందని ఇసుకను ఉచితంగా ఇవ్వడం ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త పాలనను

మిగతా 2లో

## అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**- రాజ్యసభ మాజీ సభ్యులు, డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి, సూర్య వాస్తవం:** జగన్ పార్టీ ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రు 12,500 ఆర్థిక సహాయం చేస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొంది. అధికారంలోకి వచ్చాక రు 5000 కోతపెట్టి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రు 6000 కలుపుకొని మే మాసంలో రు7500, అక్టోబర్ లో రు 4000, జనవరి లో రు 2000లు 3 విడతలుగా 49 లక్షల మంది రైతులకు ఇచ్చేదన్నారు. రైతు భరోసా పథకం బదులు తాము అధికారం లోకి వస్తె అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని, ప్రతి రైతుకు ఏటా రు 20,000 లు ఆర్థిక సాయం చేస్తామని టిడిపి తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి నెల దాటింది. ఇంకా రు 20వేలు కాదు కదా 20 పైసలు కూడా సాయం చేయలేదు. వొక వైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమయింది. ఏరువాక పౌర్ణమి కూడా అయిపోయింది. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆర్థిక సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. రైతులను ఆదుకోవాల్సిన సమయమిది. కాబట్టి వెంటనే చంద్ర బాబు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం క్రింద రు 20,000 ల ఆర్థిక సాయం ప్రతి రైతు కు చేయాలి. రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఆర్థిక సాయం చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రు 6000 లతో ముడిపెట్టకూడదు. 2020 సెప్టెంబర్ 1 న జగన్ ప్రభుత్వం జీవో 22 జారీ చేసింది. ఈ జీవో

మిగతా 2లో

## షరభత్, పానకం పంపిణీ



**కడప సూర్య వాస్తవం:** కడప నగరం 28వ డివిజన్ హబీబుల్లా వీధిలో పీర్ల పండగ సందర్భంగా టిడిపి నాయకులు అల్లా బకాష్ ఆధ్వర్యంలో షర్బత్, పానకం సోమవారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ టిడిపి నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా హోజరై షర్బత్, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు సానుపురెడ్డి శివకొండ రెడ్డి,కుమార్, అబ్దుల్లా, సలార్తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరండి.



**దువ్వూరు, సూర్య వాస్తవం :** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి అని మైదుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మీనరసయ్య తెలిపారు. సోమవారం దువ్వూరులో లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ జన సైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరుచున్నాము.సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫోటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో పాటు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు జనసేన పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని లక్ష్మీ నరసయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండయ్య, రామచంద్రుడు,గోపాల్, జయరాముడు, భాష, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శ్రీమహావిష్ణువుల వారి దశావతారాలలో ఒకటైన నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు పరిధిలోని ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్తపీఠం వారి సత్యనారాయణ స్వామి వారి దేవాలయ సముదాయంలోని శ్రీ సుదర్శన నరసింహ స్వామి వారికి, సినీ హబ్ సమీపంలోని మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి, మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రాత:కాలం నుండి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, అర్చనలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పత్తికొండ జనసేన నాయకులు

**పత్తికొండ (సూర్య వాస్తవం ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని పత్తికొండ జనసేన పార్టీ సమన్వయకర్త సిజి రాజశేఖర్ నంద్యాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధికైనా సాయ సహకారాలు అందిస్తామని మీ నియోజకవర్గంలో ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పులి శేఖర్, నాగేశ్వరరావు, తిరుపాల్, చిరంజీవి, రామచంద్ర, సుధాకర్, వీరేష్, బసన్న ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# గూగూడు కుళ్లాయ స్వామిని దర్శించుకున్న ఎంపీ ఎమ్మెల్యేలు

**-గూగూడు లో ఎమ్మెల్యే శ్రావణి, అంబికా లక్ష్మీనారాయణకు ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

**నార్పల సూర్య వాస్తవం:** మహిమాన్వితుడు గూగూడు కుళాయి స్వామిని ఆదివారం రాత్రి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు దర్శించుకున్నారు. గూగూడు సబ్ స్టేషన్ నుంచి మేళా తాళాలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ప్రతి అంగళ్ళవారిని వారి యొక్క ఏర్పాటను భక్తులను అడిగి తెలుసుకున్నారు..మొదట కుళ్లాయి స్వామి దేవాలయంలో చక్కెర చదివింపులు చేయించారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆలయ అర్చకులు ఎంపీ అంబిక లక్ష్మణ తో పాటు ఎమ్మెల్యే బండారు శ్రావణిని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు ఆకుల ఆంజనేయులు ఆకుల బాబు మాజీ ఎంపీపీ లు శాలిని ఆకుల అరుణమ్మ ఆలం వెంకట నరసనాయుడుకు ప్రత్యేక దర్శనం చేయించి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిని సాకేతపురం శోభ టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడు, ఆకుల ఆంజనేయులు, ఆకుల విజయ్ కుమార్ బాబు,ఆకుల అనిల్ తిప్పన్నా, రంగారెడ్డి ప్రతాపు, స్థానిక టిడిపి నాయకులు చికెన్ ఓబులేసు రాజన్న డీలర్ రాజన్న నరసింహులు లింగమయ్య బ్రహ్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి

**(మొదటి పేజీ తరువాయి)**విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాల పరంగా సాధించిన పురోగతి మరియు జంతులూరులో రాబోయే కొత్త ప్రాంగణానికి సంబంధించి ఎంపీకి ఉపకులపతి ఒక సమీక్షను అందించారు. ఆగస్టులో ప్రారంభమయ్యే తదుపరి సెమిస్టర్ కొత్త క్యాంపస్‌లో ప్రారంభమవుతుందని ఎంపీకి తెలియజేశారు. విశ్వవిద్యాలయం ఈ వచ్చే విద్యా సంవత్సరంలో అదనంగా 12 కోర్సులను అందిస్తోందని, ఆరు సబ్జెక్టులలో పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతోందని వివరించారు. ప్రస్తుతం 20 కంటే ఎక్కువ రాష్ట్రాల విద్యార్థులు వర్సిటీలో చదువుతున్నారని తెలిపారు. కొత్త ప్రాంగణం విశేషాలు, సౌకర్యాలు మరియు నిర్మాణ స్థితిని వైస్ ఛాన్సలర్ ఎంపీకి వివరించగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి .పి .డబ్ల్యు. డీ, ఇంజనీర్ ఎం.ఎస్.ఎన్. ఎల్ శ్రీనివాస్ సాంకేతిక వివరాలను తెలియపరిచారు. ప్రొఫెసర్ కోరి నిర్మాణం యొక్క రెండవ దశతో పాటు విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ కార్యక్రమాలను కూడా వివరించారు. కొత్త క్యాంపస్‌కు నీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్ భవనం మరియు గ్రామస్తుల ఆక్రమణ వంటి కొన్ని సమస్యల గురించి వారికి తెలియజేశారు. ఈ విషయాన్ని తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని, ఈ విషయమై కేంద్ర విద్యాశాఖ మంత్రితో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలుస్తానని ఎంపీ వర్సిటీకి హామీ ఇచ్చారు. వర్సిటీ ఉపకులపతి ప్రజెంటేషన్ చేసిన తరువాత, తక్కువ సమయంలో వర్సిటీ ఇంత పురోగతి సాధించడానికి కారణమైన వైస్ ఛాన్సలర్, మొత్తం సిబ్బంది కృషిని ఎంపీ అభినందించారు. ఈ ప్రాంతంలో అవసరమైన మైనింగ్, సోషియాలజీ, టెక్స్‌టైల్స్, జియాలజీ, ఆంత్రోపాలజీ మరియు కరువు అధ్యయనాలు వంటి సబ్జెక్టులలో విశ్వవిద్యాలయం కార్యక్రమాలు ప్రారంభించాలని ఆయన సూచించారు. యన్ఈ.పి 2020 మోడల్‌లో విద్యావేత్తలను అభివృద్ధి చేయడం ద్వారా విశ్వవిద్యాలయం ప్రశంసనీయమైన పని చేస్తోందని, తద్వారా అనంతపురాన్ని ఈ ప్రాంతంలో విద్యకి కేంద్ర బిందువుగా అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సియుఏపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఉమేష్ కుమార్, ప్రొఫెసర్ షీలా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రకారం వ్యవసాయ మోటర్లకు ప్రభుత్వం మీటర్లు బిగిస్తుంది . శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే జగన్ ప్రభుత్వం బిగించింది. ఈ జీవో రైతు వ్యతిరేకం అని కాంగ్రెస్,వామపక్ష పార్టీలు,టిడిపి చెప్పాయి. మీటర్లు బిగిస్తే పగలగొట్టాండి అని టిడిపి నాయకులు పిలుపు ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే జీవో 22 రద్దు చేస్తామని చెప్పింది టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది.నెల దాటింది. విద్యుత్ రంగం పై శ్వేతపత్రం కూడా ప్రకటించింది. జీవో 22 రద్దు ప్రస్తావన లేదు. జీవో 22 ను చంద్ర బాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. శ్రీకాకుళం జిల్లాలో బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలి.

## కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించింది

**(మొదటి పేజీ తరువాయి)**సవరించడానికి అధిక సమయం పడుతున్నదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి నిర్విరామంగా ప్రభుత్వ పాలనను ఒక గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు శ్రీశైలం అహోబిలం మహానంది యాగంటి నవనందులు ఉన్న గొప్ప స్థలమని వీటన్నిటిని ఒక సాంస్కృతిక సర్క్యూట్ ప్రణాళిక రూపొందించి నంద్యాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచడానికి కృషి చేస్తామని అన్నారు. దేశంలోని అతి పెద్దదైన ప్రాజెక్టు టైగర్ ఈ జిల్లాలో ఉన్నదని పర్యావరణ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కూటమి ఘన విజయంలో కాపు బలిజల సామాజిక వర్గం కీలక పాత్ర వహించిందని అన్నారు. ఓటమి రానున్న ఐదు సంవత్సరాలు ఏ కాకుండా మరొక 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో చక్కటి పరిపాలన అందించడానికి సిద్ధంగా ఉందన్నారు..కందుల దుర్గేష్ స్పష్టమైన ఉచ్చారణతో, చక్కటి తెలుగు పదాల పదాలతో, కంచు కంఠంతో అనర్గళంగా చేసిన ఉపన్యాసం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో తన విజయానికి విశేషంగా కృషిచేసి మద్దతు ఇచ్చిన బలిజ సామాజిక వర్గానికి రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపారు. బలిజ సంఘీయుల కళ్యాణమండపం పూర్తి కావడానికి అవసరమైన నిధులను కాపు కార్పొరేషన్ నుంచి ఇప్పించడానికి ముఖ్యమంత్రిని కలుస్తామని అన్నారు. నంద్యాల అభివృద్ధిలో మీ అందరి సహకారం కావాలని కోరారు. ఎమ్మెల్సీ రామచంద్రయ్య మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనను అంతమొందించడంలో ,కూటమి ఏర్పడడంలో పవన్ కళ్యాణ్ పాత్ర అత్యంత కీలకమని అన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం పవన్ కళ్యాణ్ పట్టుదల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ఖాయమన్నారు. తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంకితభావం, నిజాయితీ ఉన్న గొప్ప నాయకుడు అన్నారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ నంద్యాలలో చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ లోనే ఈ విజయోత్సవ ఏర్పాటు చేశామని, ప్రజలు ప్రజాస్వామిక చర్యలను సహించరని కూటమి ఘనవిజయం నిరూపించిందన్నారు.ఏ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఘన విజయంలో కీలకపాత్ర వహించిన బలిజ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఎన్ ఎం డి ఫిరోజ్, జనసేన జిల్లా అధ్యక్షుడు చింత శ్రీనివాసులు, అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీ పార్కులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక పురపాలక కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ పార్కులో సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పర్యటించారు. పార్కునందు వాకింగ్ ట్రాక్ ఇతర వసతులను పరిశీలించి పార్కును సందర్శించటానికి వచ్చిన ప్రజలతో పార్కు వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, తెలుగు యువత నాయకులు నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## ఎస్సార్ఐటీ విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఏపిఎస్బిటెట్ వారు పాలటెక్నికల్ మొదటి సంవత్సరము వారికి మార్చి, ఏప్రిల్ 2024లో నిర్వహించిన పరిక్షా ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫలితాలలో ఈఈఈ విభాగం నందు వెంకట మణికంఠ 88.30%, ప్రశాంత్ కుమార్ 84.50%, మెహజాబీన్ 80.30%, మెకానికల్లో శివకుమార్ 81-20%, ఈసిఈ నందు నందిని 87.09%, ఉమా మహేశ్వర్ 84.64%, వెంకట రాముడు 83.82%, సిఎస్ఈ నందు మానస 84.80%, మోహన్ క్రిష్ణ 76.80%, సుధాకర్ 74.30% శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తమ కనబరచిన విద్యార్థులను చెర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి. వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు అభినందించారు.

## ఆర్ అండ్ బి డిఇ లక్ష్మీ నరసింహపై కలెక్టర్‌కు ఫిర్యాదు : సిపిఎం సత్యం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రొద్దుటూరు ఆర్ అండ్ బి డిఇ లక్ష్మీ నరసింహపై కలెక్టర్ కి సోమవారం ఫిర్యాదు చేసినట్లు సిపిఎం సత్యనారాయణ తెలిపారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ బిడిఇ గా పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ ఆయన పనులు పక్కనపెట్టి ఆర్ అండ్ బి ఆఫీసులో ఉన్న10 టన్నులు పైగా ఇనుము ఆఫీస్ నుంచి దొంగతనం చేసి బయటికి తరలించారని, కొద్దిరోజుల తర్వాత ఈ విషయం బయటికి రావడం పత్రికల్లో రావడం తిరిగి ఆ ఇనుమంతా ఆఫీసులో చేర్చడం జరిగిందని, దాన్ని ఎవరు ఆఫీసుకు చేర్చినారు ఏ వెహికల్ లో వచ్చింది సీసీ కెమెరాలు చెక్ చేసి కేసు నమోదు చేయాలన్నారు ఆర్ అండ్ బి ఈ ఈ ఈ విషయాన్ని విచారణ జరపకుండా పక్కన పెట్టేసి డి ఈ ని కాపాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. దొంగలపై చర్యలు తీసుకోకపోతే దీనిపై ఆర్ అండ్ బి ఆఫీస్ దగ్గర ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గుండె వ్యాధితో బాధపడుతున్న నజీర్ బాషాకు ఆర్థిక సహాయం



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) రైల్వేకోడూరు పట్టణంలోని గాంధీనగర్ వీధిలో నివాసముంటున్న షేక్ ఖదురాన్ బీ భర్త నజీర్ బాషా కొంతకాలంగా గుండె వ్యాధితో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు స్తోమత లేక, వారు సహాయం కోసం రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మిని సహాయాన్ని కోరారు.ఆమె వెంటనే స్పందించిన ముక్కా వరలక్ష్మి ఆదివారం ఎన్నో వేలాది కుటుంబాలుకు ఆర్థికంగా ఆదుకున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత, ముక్కా ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. వారింటికి ఎవరైనా సహాయం కోసం పోయేనియెడల ఎవరిని నిరుత్సాహ పడకుండా చేయడమే వారి ధ్యేయంగా పెట్టుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దళితుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**బద్వేలు, సూర్య వాస్తవం:**కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామంలో దళిత కులానికి చెందిన కదిరి ప్రభాకరపై నూనె పోసి గాయపరిచిన గజ్జల వెంకటసుబ్బారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు వారు విలేకరులతో మాట్లాడుతూ దళితుడైన కదిరి ప్రభాకర్ పక్క గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా నీరసపడి కళ్ళు తిరిగి పడే నేపథ్యంలో పెన్న పేరూరులో ఉన్న బండ పైన సొమ్మసిల్లి పడిపోవడంతో ఆ బండ అగ్రకులస్తులైనందున దళితుడు అయిన నువ్వు మా అరుగు మీదనే కూర్చుంటావా అని బండబూతులు తిడుతూ అతని కొట్టడం జరిగిందని అన్నారు. అనవసరంగా కొడుతున్నావు ఏమని ప్రశ్నించిన అతనిపై నూనె పోసి గాయపరచడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రవర్తించడం అగ్రకుల అహంకారానికి పరాకాష్టని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న నేటికీ అనేక గ్రామాల్లో అగ్రకుల పెత్తందారీ వ్యవస్థ నడుస్తుందని అన్నారు. అంటరానితనం సమస్య పోలేదని ఇప్పటికైనా అధికారులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డ అతన్ని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కుల అహంకారంతో దళితుల పైన దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిపైన చర్యలు తీసుకోవడంలో ఏ ప్రభుత్వం వచ్చిన విఫలమగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఇటువంటివి జరగకుండా వెంటనే చర్యలు చేపట్టి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య దళిత సంఘం సీనియర్ నాయకుడు బత్తల కూరి కేశవయ్య, మునయ్య తదితరు పాల్గొన్నారు.



## ఆ గ్రామాలకు మోక్షం ఎన్నడు

### -ఈ ప్రభుత్వంలోనైనా అభివృద్ధి జరిగేనా
### -ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం లో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక మరుగున పడ్డాయి గతంలో చాలామంది శాసనసభ్యులు మారారు కానీ అభివృద్ధి వైపు చూడకుండా కేవలం కాలయాపన చేసి పబ్బం గడుపుకుని పోయారని ఆయాగ్రామాల.ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలంలో ఎద్దులపల్లి పాల్యం కత్రిమల కోనేపల్లి అప్పాజీపేట గ్రామాలలో రహదారి ఏర్పాటు కాక గత ఐదు సంవత్సరాల నుండి నరకయాతన పడుతున్నారు. దీనికి తోడు.రోడ్డుపైన మురుగనేరు ప్రవహిస్తున్న.గ్రామాల సర్పంచులు అభివృద్ధికి నోచుకోలేక సమయాన్నంతా వృధా చేసి కాలయాపన చేశారు. ఎందుకంటే ఆ సర్పంచుల చేతిలో అభివృద్ధి చేయడానికి నిధులు రాకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచాయతీ నిధులను పక్కదారి మళ్లించిన సంగతి అందరికీ తెలిసినదే.ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవ తీసుకొని ఆ గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాలెం నుండి అప్పాజీపేట కత్రిమల రహదారి గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేశారు.. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.పాలెం గ్రామానికి. ప్రత్యేక చొరవ తీసుకున్నామని చెప్పారు కానీ. అభివృద్ధి మాత్రం శూన్యం.




రెండుసార్లు ఎంపీపీలు ఆ గ్రామంలో ఉన్న కనీసం రోడ్డు కూడా వేయించుకోలె ని పరిస్థితి ఉందంటే వారు ఎలా ప్రజలకు సేవ చేశారో. చెప్పగానే అర్థమవుతుంది. కత్రిమల గ్రామంలో ఎల్లప్పుడూ రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తున్న అధికారులు గాని సర్పంచు గాని చోద్యం చూడటంపై పల అనుమానాలకు తావిస్తోంది దీనికి తోడు కత్రిమల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద మురుగునీరు ఉన్న పట్టించుకోరు దోమల బెడద ఉన్నందున అక్కడ విష జ్వరాలతో కాలనీవాసులు ఇబ్బందులు తప్పవు ఇప్పటికైనా ఆ సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయా గ్రామస్తులు ప్రజలు కోరుతున్నారు.

## ఎర్రచందనం స్మగ్గర్లు ఏ పార్టీలో దాగి ఉన్నా ఏరివేయాలి

### వైసీపీ పాలనలో పెట్రేగిన బడా పుష్పాల పై సిఐడి ద్వారా విచారణ చేపట్టాలి
### -మీడియా సమావేశంలో పోతు గుంట రమేష్ నాయుడు డిమాండ్.

**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:**ఎర్రచందనం స్మగ్గర్లు ఎంతటి వారైనా? ఏ పార్టీలో దాగి ఉన్నా వారిని ఏరి వేసేందుకు నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఎర్రచందనం ను, అడవులను లూటీ చేసి లక్షల కోట్ల రూపాయలు దండుకొని ప్రస్తుతం దాక్కొని ఉన్నటువంటి బడా పుష్పాలను సిఐడి ద్వారా పట్టుకుని కఠినంగా శిక్షించి అడవులను కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. రాజంపేట బిజెపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందని గత ఐదు సంవత్సరాల్లో అడవిని దోపిడీ చేసిన వారందరి పైన సిఐడి ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఖరీదైన మొక్కలు రెండు ఉన్నాయన్నారు. అందులో ఒకటి ఆఫ్రికన్ బ్లాక్ వుడ్ కాగా.. రెండవది ఎర్రచందనం అని తెలిపారు. ఈ ఎర్రచందనం భారతదేశంలో ఎక్కడా కూడా లభించవని ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే అది కూడా మన శేషాచల అటవీ ప్రాంతంలోని విపరీతంగా పండుతాయని పేర్కొన్నారు. ఒక కిలో ఎర్రచందనం వెయ్యి రూపాయల నుండి 5000 రూపాయల వరకు బహిరంగ మార్కెట్లో పలుకుతుండటంతో అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అడవికి దగ్గరగా ఉన్నవారు, కొద్దిమంది బడా నాయకులు , అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులతోనే చేతులు కలపడంతో వారి కనుసనల్లో ఈ వ్యాపారం యథేదచ్ఛగా జరుగుతోందని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల్లో అనధికార లెక్కల ప్రకారం 8 వేల టన్నుల అక్రమ రవాణా జరిగినట్టు తెలుస్తుండగా..గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 836 టన్నుల ఎర్ర చందనాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరిగిందన్నారు. అంటే ఈ రెండింటి మధ్య వ్యత్యాసం చూస్తే స్మగ్లింగ్ చేసిన దాంట్లో పదవ శాతం కూడా ప్రభుత్వం అమ్మ లేకపోయింది అంటే దీని వెనక ఎంత పెద్ద బడా బడా పుష్పాలు ఉన్నారో మనకు స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. వీరు విచ్చలవిడిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేసి అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బయట ప్రాంతాల్లో భూములు కొనడమే కాకుండా ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా ఆ నల్లధనాన్ని ఖర్చు పెడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పూర్తిగా సహకారం అందించి వారి విజయానికి దోహదపడుతూ విజయం సాధించినాక తమ వ్యాపారానికి సహకరించాలని ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని తెలిపారు. పోలీసులు ఏ ప్రభుత్వం వస్తే వారికి అనుకూలంగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది కాబట్టి బడా పుష్పాలు బడా స్మగ్లర్లు రాజకీయ నాయకులతో, ఉన్నత అధికారులతో సత్సంబంధాలు పెట్టుకుని ఎర్రచందనం అక్రమ రవాణాన్ని జోరుగా



సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇటీవల నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వంలో కూడా ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే లోపే రాజంపేట నియోజకవర్గంలోని ఓ మండలానికి బడా స్మగ్లర్ కొన్ని లారీల ఎర్రచందనాన్ని అక్రమంగా తరలించి దర్జాగా కోట్ల రూపాయలు ను సొమ్ము చేసుకున్నారని స్థానికులు గుసగుసలాడుకోవడం చర్చనీయాంశంగా మారిందన్నారు. ఎర్రచందనం జాతీయ సంపద కాబట్టి దీనిని కాపాడడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. వెంటనే నూతన ప్రభుత్వం ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు ఉక్కు పాదం మోపాలన్నారు. అదేవిధంగా అడవులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో నివసిస్తున్న రైతులకు ,ప్రజలకు ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి కొత్త వ్యక్తులు ఎవరైనా అడవుల వైపు వస్తుంటే వారిని అక్కడికి రానివ్వకుండా నిలుపుదల చేసి వెంటనే ఆ సమాచారం అధికారులకు అందించే వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. అటవీ ప్రాంతంలో దగ్గరగా ఉన్న గ్రామాల్లో ని నిరుద్యోగులకు ఈ అటవీ సంరక్షణ బాధ్యత అప్పగించి వారికి కొంత జీవనోపాధి కల్పిస్తే ఈ అరుదైన జాతీయ సంపదను కాపాడకోగలుగుతామని చెప్పారు. బడా స్మగ్లర్లు బడా పుష్పాలు ఏ పార్టీ వారైనా, ఎంతటి వారైనా మొహమాటానికి పోకుండా వారిపైన కఠిన చర్యలు తీసుకుంటే రాబోవు రోజుల్లో ఈ అక్రమ ఎర్రచందన రవాణాను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. ఇటీవల మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక సందర్భంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నుండి తరలిపోయిన ఎర్రచందనం నేపాల్ లో పట్టుబడిందని దీని వెనక అన్నమయ్య జిల్లాలోని మాజీ మంత్రి హస్తం ఉందని వారు పేర్కొనడం జరిగింది దానికి సంబంధించిన దానిపైన పూర్తి విచారణ మా శాఖ చేపడుతుందని వారు పేర్కొన్న విషయం తెలిసిందే కావున త్వరగా దానిపైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు జికే నాగరాజు మరియు రమణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి నాయకులు పీ .శ్రీనివాసులు చిన్నయ్య బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ పాల్గొన్నారు

## శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శివోహం అన్నప్రసాద సేవా సంఘం సభ్యుల సహకారంతో సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు గత 2 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం తరపున అన్నప్రసాద సేవ నిర్వహిస్తున్నామని, ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్విరామంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ, సీఆర్పీ లపైన చర్యలు తీసుకోవాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ, సీఆర్పీ లపైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు కోరారు. సోమవారం ప్రగతిశీల విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో వారు ఈ విషయమై ప్రొద్దుటూరు డీప్యూటీ డిఈఓ క్రిష్టప్పకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## కువైట్లో కష్టాల్లో ఉన్న తెలుగువారికి సహాయం చేస్తున్న తెలుగుబిడ్డ జిలకర మురళి రాయల్



**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం** కువైట్లో కష్టాల్లో ఉన్న తెలుగువారికి ఎలాంటి ఇబ్బంది వచ్చిన తన కి తెలిసిన వెంటనే అక్కడ వాలి పోయి వారికి ఎలాంటి సహాయం కావాలో సహాయం చేస్తున్న తెలుగుబిడ్డ జిలకరమురళి రాయల్ఇప్పుడు ఉన్న ప్రపంచం లో ఎవరికి ఏమి అయితే మనకు ఏమి అనే ఈరోజుల లో ఇలాంటి వారు ఉన్నారు అంటే అది మన అన్నమయ్య జిల్లా కె గర్వకారణం గా చెప్పు కోవచ్చు ఇటీవల సోషియల్ మీడియా లో అన్నమయ్య జిల్లా వాయల్పాడుమండలం చింతపర్తిపర్తి గ్రామం కి చెందిన శివ అనే వ్యక్తి నెల క్రితం బతుకు తెరువు కోసం గల్ఫ్ దేశం అయినా కువైట్ వెళ్ళాడు అక్కడ అతని ఎడారి లో పనికి పెట్టారు అక్కడ దుర్భర మైన జీవితం భరించ లేను అని తమను ఇండియా కీ రపించాలని ఏడుస్తూ సోసియల్ మీడియా గ్రూప్ లో పెట్టడం జరిగింది ఈ విషయం ని మీడియా ఆఫీసర్స్ గ్రూప్ లోచూసి స్పందించిన జిలకర మురళి రాయల్ వెంటనే ఎంబసి అధికారులు మరియు. అతనికి సంబంధించిన స్పాన్సర్ మాట్లాడి అధికారులు అతి త్వరలో ఇండియా కు పంపించే ప్రయత్నం లో ఉన్నాము సూర్య రాజంపేట డివిజన్ ప్రతినిధి కీ తెలిపారు చింతపర్తి గ్రామం వాయుల్పాడు మండలానికి చెందినవి . శివ మన ఇండియన్ ఎంబసి షాల్టర్ లో క్షేమం గా ఉన్నాడని తెలపడం జరిగింది.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**పామిడి సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి. దేవాలయంలో సోమవారం కావడంతో ఆలయ ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి ఆలయ అధికారి కృష్ణయ్య.ఆధ్వర్యంలో స్వామివారికి పలు అభిషేకాలు అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి భోగేశ్వర స్వామి.దేవాలయానికి చరిత్ర ఉన్నది ఇక్కడ ఉన్నటువంటి శివలింగానికి భక్తులెవరైనా తొమ్మిది సోమవారాలు పూజలు చేసి స్వామివారిని కొలుచుకుంటే సంతానం లేని వారికి సంతానం కలుగుట అనారోగ్యంగా ఉన్నవారు ఆరోగ్యంగా ఉంటారని భక్తుల విశ్వాస నమ్మకమని ఆలయ ప్రధాన అర్చకుడు తెలియజేశారు.

## పశువుల సంతను తిరిగి యధాస్థితి

**మైదుకూరు సూర్య వాస్తవం:** పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో మునిసిపాలిటీ కౌన్సిలర్ల సర్వసభ్య సమావేశంలో మైదుకూరు మున్సిపాలిటీకి తలమానికమైన పశువుల సంతను తిరిగి యధాస్థితికి తీసుకురావాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరియు కౌన్సిలర్లు అందరూ



ఏకగ్రీవ తీర్మానం చేసినారు కాబట్టి ఆప్రాంతాన్ని పరిశీలించి చుట్టూ ఉన్న కంప చెట్లను తొలగించుటకు సహకరించిన 17వ వార్డు కౌన్సిలర్ భర్త పట్టణ ఉపాధ్యక్షులు యాపరాల లక్ష్మీనారాయణ యాపరాల చిన్న మేకల చిన్న ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు 5 రోజులకి పెంచాలి

**-పత్తికొండ లో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలి**
**- జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు**

**పత్తికొండ సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఐదు రోజులకు పెంచాలని అదేవిధంగా హొసూరు బైపాస్ లో ఉన్న హంద్రీనీవా కాలవలో వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలనీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో చవితి ఉత్సవాలు ఐదు రోజులకు అనుమతి తప్పనిసరి ఇవ్వాలని వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జన స్థలంలో ఘాట్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అలాగే కొన్ని సంవత్సరాల నుండి పత్తికొండ పట్టణంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని వినాయక పండుగను వైభవంగా నిర్వహిస్తున్నామని అయితే వినాయక విగ్రహాలను ఊరేగింపు అనంతరం పట్టణ సమీపంలో హంద్రీనీవా కాలువ లో నిమజ్జనం చేస్తూ వస్తున్నామని అయితే హంద్రీనీవా కాలువలో నిమజ్జన సమయంలో ఎటువంటి ఘాట్ లేకపోవడంతో వినాయక విగ్రహాల నిమజ్జనంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కొన్ని సందర్భాలలో భారీ విగ్రహాలు విరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రస్తుతం హంద్రీనీవా కాలువలో ఎటువంటి నీరు లేనందున అధికారులు తక్షణమే స్పందించి పట్టణ సమీపంలో



హెరీసూరు బైపాస్ రహదారిలో ఉన్న హంద్రీనీవా కాలువ దగ్గర వినాయక ఘాట్ ఏర్పాటు చేయాలని వినాయక విగ్రహాల నిమిజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అలాగే ప్రతి సంవత్సరం కూడా కార్తీక మాసం రోజున దీపాలు విడిచేటప్పుడు హంద్రీనీవా కాలవలో భక్తులు జారి పడుతున్నాను కావున మెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీర రాజులు, రామలింగయ్య, నరేష్, బాలు, చిన్న లింగం, నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):**రైల్వే కోడూరు పట్టణంలోని గిరిజమ్మ వీధిలో ఉన్న గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు గ్లోబల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహికులు పార్థ సారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగంపేట ఏపీఎండిసి సిపిఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుండదని ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏపీ ఎండీసీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపీ ఎం డి సి ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. అదేవిధంగా యువత నిరుద్యోగం నుండి కాపాడుకునేందుకు ఇలాంటి అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి పొందవచ్చని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ ప్రార్ధసారధి




మాట్లాడుతూ మహిళలకు టైలరింగ్ మగ్గం వర్క్ తోపాటు కంప్యూటర్ కోర్స్ నందు ఇస్తున్నామని ప్రతి గ్రామంలో యువతకు మహిళలకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు మంగంపేట నందు టైలరింగ్ మగ్గం వర్క్ నందు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు పాలింకోట పద్మావతి హారిక, పవిత్ర, గంగాదేవి మహిళలు పాల్గొన్నారు.

# కామరాజ్ నాడార్ 122 వ జయంతి వేడుకలు

**-బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి**

**తిరుపతి సూర్య వాస్తవం:** తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా జనహృదయనేతగా,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని తమిళనాట ప్రజల హృదయాలలో చిరస్థాయిగా సంపాదించుకున్న సామాజిక తత్వవేత్త శ్రీ కామరాజ్ నాడార్ గారని బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు. బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కామరాజ్ నాడార్ 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.లీలామహల్ వద్ద సోమవారం జరిగిన 122వ జయంతి కార్యక్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి తో పాటు తిరుపతి మాజీ శాసన సభ్యురాలు శ్రీ సుగుణమ్మ, బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.తిరుపతిలో నాడార్ల సంఘం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కిరణ్ కుమార్, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆనంద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో సంఘం సభ్యులు పాల్గొని బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి నాడార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉచిత విద్యను,ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ విద్యా సంస్థల ప్రమాణాలను పెంచి “విద్యా పితామహుడుగా” తమిళనాడు ప్రజల చేత పిలవబడుతున్న కామరాజ్ నాడార్ రాజకీయ జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం కావాలన్నారు.భారతరత్న అవార్డు గ్రహీతగా భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కార్యకర్తగా కీలక పాత్ర పోషించిన వ్యక్తి క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు జీవితం గడిపి దేశం కోసం బ్రహ్మచారిగా నిస్వార్థ సేవలు అందించిన మహనీయులు కామరాజు నాడార్ సేవలు చిరస్మరణీయమని,వారు సమాజ హితం కోసం చేసిన సంస్కరణలను నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు.



# కౌలు రైతులు ప్రతి ఒక్కరూ సాగు ధృవీకరణ పత్రాలు పొందాలి



**ఖాజీపేట సూర్య వాస్తవం:** కౌలు రైతులకు భూమి సాగు చేస్తున్న ప్రతి రైతుకు పంట సాగు హక్కు పత్రాలను అందజేస్తామని ఖాజీపేట మండల తహసిల్దార్ వెంకటలక్ష్మి మరియు మండల వ్యవసాయ అధికారి నాగ అర్చన పేర్కొన్నారు అనంతరం మండల కేంద్రమైన ఖాజీపేట లోని చెములపల్లె గ్రామంలో సోమవారం రోజున గ్రామసభ నిర్వహించారు అనంతరం తహసిల్దార్ వెంకటలక్ష్మి మండల వ్యవసాయ అధికారి నాగ అర్చన మాట్లాడుతూ కౌలుకు భూమి చేసుకుంటున్న రైతులు వ్యవసాయ అధికారులను మరియు రెవెన్యూ అధికారులను సంప్రదించి సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలని ఈ కార్డు పొందిన రైతులకు 11 నెలలు కాల వ్యవధి మాత్రమే భూమి సాగు చేసే హక్కు ఉంటుందని పేర్కొన్నారు అనంతరం మండల వ్యవసాయ అధికారి నాగ అర్చన మాట్లాడుతూ పంట సాగు పత్రం వల్ల పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ పంటకు మద్దతు ధర అన్నదాత సుఖీభవ వంటి ఫలితాలను రైతులు లబ్ధి పొందవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రవి రైతులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన మంత్రి



**నాయుడుపేట సూర్య వాస్తవం:** కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన తిరుపతి జిల్లా నాయుడుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. గూడూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ ఘటనపై జిల్లా జాయింట్ కలెక్టర్ తో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మంత్రి నాయుడుపేటలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి భోజనశాల, వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బందితో మంత్రి మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలన్నారు. కేర్ టేకర్స్ విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంత్రితో పాటు విద్యార్థులను పరామర్శించిన వారిలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ,తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు ఉన్నారు.

# జిల్లా స్థాయి జంప్ రోప్ పోటీలు

**మైదుకూరు సూర్య వాస్తవం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదుకూరు లో జిల్లా స్థాయి జంప్ రోప్ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేధా డిఫెన్స్ అకాడమీ చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు మాట్లాడుతూ క్రీడలు శారీరక,మానసిక వికాసాన్ని కలిగిస్తాయని,విద్యార్థులు రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలన్నారు.పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో పాల్గొని క్రీడల్లో శారీరక ధృఢత్వాన్ని పెంపొందించు కోవాలన్నారు.తదనంతరం రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించి,కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నం శెట్టి నరసింహులు ను శాలువా,పూల మాల తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంప్ రోప్ స్టేట్ సెక్రటరీ అనిల్, పిడీలునాయక్,ప్రసాద్,నాగార్జున,పుష్పలత,చంద్రావతి, వినోనియరాణి,పాఠశాల ఉపాధ్యాయులు సూర్య నారాయణ రెడ్డి, మీసాల మూనెయ్య .శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైన శంకరాచార్య విద్యార్థులు

## - కరస్పాండెంట్ రామమోహన్ రెడ్డి




**దువ్వూరు, సూర్యవాస్తవం :** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జంపురోప్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మూలె రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మైదుకూరులోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి పోటీల ఎంపికకు ఈ పాఠశాల నుండి 27 మంది విద్యార్థులు, క్రీడా ఉపాధ్యాయులు సంజీవరాయుడు ఆధ్వర్యంలో పాల్గొన్నారు.ఈనెల 26 ,27 తేదీల్లో నంద్యాల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు రామ మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను క్రీడా ఉపాధ్యాయుడిని శ్రీ శంకరాచార్య పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం నిర్వహణ

**అన్నమయ్య సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం ,కృషి ,పట్టుదల ధనాత్మక ఆలోచన, ఒత్తిడిని జయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ, నైపుణ్య అభివృద్ధి తో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూ స్కిల్స్ మరియు తరచుగా ఇంటర్వ్యూ సమయంలో ఎదురయ్యే ప్రశ్నలు మరియు వాటికి సమాధానాలు పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ %వీ%.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని




డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ మరియు కస్టమర్ రిలేషన్ మేనేజ్మెంట్ వంటి అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బాబు విజన్ తో పారిశ్రామికాభివృద్ధి

## - టిడిపి ఇన్చార్జ్ ముక్కా




**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రాష్ట్రంలో పారిశ్రామికా భివృద్ధిని ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాటి రారని ముఖ్యంగా ఆయన ప్రమాణ స్వీకారానికి పారిశ్రామికీకరణ అధినేతలు ఎంతోమంది వచ్చిన సందర్భం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రపంచ దేశాలకు తెలుసని ఆయన అన్నారు. రాఘవరాజపురం టిడిపి కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉత్తిత్తి మాటలతో కాలయాపన చేసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తాడని ఇది తెలుగు రాష్ట్రాలకు తెలుసునని ఆయన చేసే ప్రతి పనిలోనూ నిజాయితీ ఉంటుందని అన్నారు. అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంలో అమరావతి రైతులకు అవధులు లేవని అన్నారు. అదేవిధంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పెండింగ్ సమస్యలపై ప్రత్యేకంగా చంద్రబాబు నాయుడుతో చర్చించి తప్పక అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేసి చెప్పిన మాటకు కట్టుబడి పని చేస్తామని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు.రాష్టంలో రైతులు పడుతున్న శ్రమలను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్ తదితర వాటిపై దృష్టి సాధించి రానున్న కాలంలో రైతు ప్రభుత్వంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లెం వెంకటరమణారెడ్డి, ఎన్ఎస్ఆర్, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, నాగేశ్వర్రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి తోపాటు టిడిపికి,జనసేనకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇతర జిల్లాల సదరం సర్టిఫికెట్లపై విచారణ..!

## - 68 మందికి నోటీసులు

**దువ్వూరు, సూర్య వాస్తవం :** ఇతర జిల్లాలలో సదరం సర్టిఫికెట్ తీసుకుని పింఛన్లు పొందుతున్న వారికి నోటీసులు పంపినట్లు మండల అభివృద్ధి అధికారి సుగుణ శ్రీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఇతర జిల్లాల నుంచి సదరం సర్టిఫికెట్లు తీసుకుని పింఛన్లు పొందుతున్న వాటిపై విచారణ జరిపించాలని ఆదేశాలు వచ్చాయన్నారు. అందులో భాగంగా దువ్వూరు మండల పరిధిలో 68 మంది పింఛన్దారులు ఇతర జిల్లాలలో సదరం సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు. నోటీసులు అందిన వారందరూ ఆగస్టు 25వ తేదీ లోపల కడపలోని రిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి అక్కడ చెక్ అప్ చేయించుకుని సర్టిఫికెట్లను తెచ్చుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు సంబంధించిన అధికారులను అడిగి తెలుసుకోవాలని ఎంపీడీవో పేర్కొన్నారు.



# అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలి




### -ఆగస్టు 2 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

### -జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**రాయచోటి సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో జేసీ అధ్యక్షతన కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల ఇంటి వద్దకు ఆరోగ్య కార్యకర్తలు పరీక్ష చేయడానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలేదా ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండిటి మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపును పటిష్టంగా నిర్వహించాలన్నారు.సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కె. కొండయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం లో భాగంగా మొత్తము 1237 టీములు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్షణాలు పరిశీలిస్తారన్నారు. ఈ సర్వే పరిశీలించడానికి 502 మంది సూపర్వైజర్లు నియమించారన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఈ సర్వేలో అనుమానంగా ఉన్న వారిని గుర్తించి వైద్యాధికారులు పరిశీలించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ మందులు వెంటనే అందజేస్తారన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బందికి టీములకు సర్వేలో ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించగలిగితే అంగవైకల్యం నివారించవచ్చునన్నారు.అనంతరం కుష్టు వ్యాధి ప్రచార పోస్టర్లను, పాంప్లెట్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ , డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి పారామెడికల్ అధికారి రవికుమార్ , డిప్యూటీ పారామెడికల్ అధికారులు శంభు ప్రసాద్ వేణుగోపాల్ మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బేటి బచావో బేటి బడవో పై అవగాహన సదస్సు




**రైల్వే కోడూరు ( సూర్య వాస్తవం):** రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ శక్తి భవన్ లో సోమవారం నూరు రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బాలికోన్నత పాఠశాల లోని భేటీ బచావో బేటి బడవో బాల్యవివాహాల అనర్ధాలపై , డయేరియా నివారణ పై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి మహిళలకు వన్ స్టాప్ సెంటర్ గురించి ,చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన భేటీ బచావో బేటి బడావో పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, ఏసి డిపిఓ సరళా దేవి, చంద్ర వన్ స్టాప్ సెంటర్ చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ తది తరులు పాల్గొన్నారు.

## జూలై 17న జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

**రైల్వే కోడూరు( సూర్య వాస్తవం):** ఈనెల 17న పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఉద్యోగం మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ జాతీయ సమస్త అయినా 24/7 ఏ ఐ ఉద్యోగుల భర్తీ చేసేందుకు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మామిడికాయల టెంపో బోల్తా.



**శాంతిపురం సూర్య వాస్తవం:** శాంతిపురం మండలం ఏడవమైలు గ్రామం వద్ద సోమవారం ఉదయం మామిడికాయల లోడ్డుతో వెలుతున్న టెంపో రోడ్డుపై అదుపుతప్పి బోల్తా పడింది. టెంపో బోల్తా పడటంతో మామిడికాయలు మొత్తం రోడ్డుపై పడ్డాయి. దీంతో కుప్పం పలమనేరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ రోడ్డు ప్రమాదంలో టెంపో డ్రైవరుకు స్వల్ప గాయాలు అయ్యాయి.

## లంకమల అభయారణ్యంలో కూంబింగ్

### -18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : స్మగ్లర్లు పరారీ

**సిద్దవటం సూర్య వాస్తవం:** లంకమల అభయారణ్యంలోని సిద్ధవటం రేంజ్, సిద్ధవటం బీట్ నందు సమస్యాత్మక ప్రదేశాలలో సోమవారం నిర్వహించిన కూంబింగ్ లో 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని స్మగ్లర్లు పరారీ అయినట్లు రేంజర్ కళావతి తెలిపారు. రేంజర్ మాట్లాడుతూ కడప జిల్లా అటవీ శాఖాధికారి పి. వి సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్ధవటం ఫారెస్ట్ ఫోర్స్ స్పెషల్ టీమ్స్ గా ఏర్పడి కూంబింగ్ నిర్వహించామన్నారు. సిద్ధవటం రేంజర్ కళావతి ఆధ్వర్యంలో గొల్లపల్లి డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సిద్ధవటం ఇంచార్జ్ ఫారెస్ట్ బీటు అధికారి పెంచల్ రెడ్డి, సిద్ధవటం అసిస్టెంట్ బీటు అధికారి హైమవతి దేవి, బేస్క్యాంప్ సిబ్బంది, పోటెక్షన్ వాచేర్స్ తో కూడిన స్పెషల్ టీం సిద్ధవటం రేంజ్ లోని సిద్ధవటం బీట్ నందు సమస్యాత్మక ప్రదేశాలలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది ఎర్రచందనం చెట్లను నరుకుతూ కనిపించారన్నారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా, దుంగలను అక్కడే వదిలేసి పారిపోయారన్నారు. మొత్తం 18 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, స్మగ్లర్ల కోసం స్పెషల్ టీమ్స్ గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.



## రాష్ట్ర మంత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత.ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద. బిసి వెల్ఫేర్ మంత్రి సవిత తో.పాటు పలువురు మంత్రులను సోమవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయము నందు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జితేంద్ర గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం జితేందర్ గౌడ్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి బిజెపి పార్టీకి పట్టం కట్టారు తెలుగుదేశం పార్టీపై మరల రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతోనే ఓటు వేసి గెలిపించారన్నారు అనంతరం మంత్రులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన వారందరికీ త్వరలో న్యాయం జరుగుతుందన్నారు ఏది ఏమైనా మీలాంటి వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని మంత్రులు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో రవి శంకర్ గౌడ్.వీరభద్రయ్య.కురుబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ఇష్టనుసారంగా మాట్లాడితే సహించం

### - వెంటనే క్షమాపణలు చెప్పాలని పాత్రికేయుడు కత్రిమల సుబ్బు డిమాండ్



**గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం ):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సబబు కాదని సీనియర్ పాత్రికేయులు కత్రిమల సుబ్బు ఖండించారు. అనంతరం సుబ్బు మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి మీరు ఎంతో గౌరవమైన వ్యక్తి పాత్రికేయులను చిన్న చూపు చూస్తే ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. రాబోయే రోజుల్లో మీకు మీ పార్టీకి మనగడ లేకుండా చేసేది మీలాంటి వారే ఎందుకంటే పాత్రికేయులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తారు. ఎవరైనా మాకు ఇబ్బందులు కలిగిస్తే దేనికైనా ఎక్కడికైనా వెళ్లడానికి జర్నలిస్ట్ సంఘాలు ఉన్నాయి వెంటనే మీరు మనసు మార్చుకొని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలి లేదంటే విడతల వారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## కొండచిలువ హల్ చల్

**శ్రీరంగరాజపురం సూర్య వాస్తవం:** శ్రీరంగరాజపురం మండలంలోని తయ్యూరు పంచాయతీ, పెద్ద తయ్యూరు గ్రామం వద్ద కొండచిలువ హల్ చల్ చేసింది. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కొండచిలువ గ్రామ పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండటంతో స్థానికులు వెంటనే దాని హతమార్చారు. పక్కనే అడవి ఉండటంతో పాములు బెడద ఎక్కువగా ఉందని వాపోయారు. కొండచిలువను హతమార్చడంతో స్థానికులు ఊపిరి పిలుచుకున్నారు.

## భద్రమైన భవితవ్యం కోసం జనసేన

### -18 నుంచి కొత్తగా క్రియాశీలక సభ్యత్వం

**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఈనెల జూలై 18 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు పత్తికొండ నియోజకవర్గం పరిధిలో ఆయా గ్రామాల నుండి సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు జనసేన నాయకులు సిజి రాజశేఖర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పుకు పునాది వేద్దాం.. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టలని పత్తికొండ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నీ విజయవంతం గా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కొరకు 9154130010 ఈ నంబర్ ను సంప్రదించాలని ఆయన విన్నవించుకున్నారు



## ప్రజల సమస్యల అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదు

### -జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. అర్జీలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలి. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.



**సోమల సూర్య వాస్తవం:** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికుల వివరాలు మేరకు సోమల మండలం కందూరు నుండి నిమ్మనపల్లికి వెళ్లే మార్గంలోని అప్పన్న గారి పల్లె క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనదారుడుని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఈ మలుపు వద్ద సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నయని స్థానికులు తెలిపారు.

## అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం టౌన్ సూర్య వాస్తవం:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్ల (ఆర్టిఫిషియల్ లెగ్స్)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుట్లూరు మండలం కందిగోపుల గ్రామానికి చెందిన వెంకట రామయ్య, ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన ఓబులమ్మ, గుత్తి ఆర్ఎస్ కు చెందిన భాగ్యమ్మ అనే ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి 3 వేల రూపాయలు విలువ చేసే కృత్రిమ కాళ్లను మరియు వెయ్యి రూపాయలు విలువచేసే చేతి కర్రలను జిల్లా కలెక్టర్ వారు కూర్చున్న చోటుకే స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాళ్లు అందజేసేందుకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఎడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్.

### -సుమారు 45 లక్షల విలువ గల 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

**పూతలపట్టు సూర్య వాస్తవం:** చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, జిల్లాలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూతలపట్టు ఎస్సై సుదర్శన్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నెల్లూరు జిల్లా ముదివర్తి పల్లె గ్రామానికి చెందిన ముసళ్ళ సందీప్ సాయి(24) మోటార్ సైకిల్ పై వచ్చి పోలీసులను చూసి పారిపోతుండగా, అతనిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతను నడుపుతున్న పల్సర్ మోటార్ సైకిల్ పత్రాల గురించి విచారించగా సదరు మోటార్ సైకిల్ పూతలపట్టులో దొంగలించినట్లు నేరం అంగీకరించాడు. అనంతరం అతనిని పూతలపట్టు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచారించగా అతను మోటారుసైకిల్ ను దొంగలిస్తుంటానని నేరం ఒప్పుకున్నాడు.అతను దొంగిలించిన 45 లక్షల విలువగల 50 మోటార్ సైకిల్ లు తన ఇంటి వద్ద ఉన్నాయని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అతను ఇంటి వద్ద దాచిపెట్టిన 50 మోటార్ సైకిల్ లను తన ఇంటి వద్దకు వెళ్లి వాహనాలను స్వాధీనం చేసుకుని పూతలపట్టు పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. గూడూరు, ఇందుకూరుపేట, నెల్లూరు రూరల్, భాకరాపేట, ఒజిలీ, పీలేరు, తిరుపతి, పుల్లంపేట, శ్రీకాళహస్తి, పాకాల, పూతలపట్టు, కాణిపాకం, ప్రాంతాలలో మోటార్ సైకిళ్లను దొంగలించినట్లు తెలిపాడు. అనంతరం ముసళ్ళ సందీప్



సాయిపై సిఆర్ నెంబర్,97/2024, ఐపీసీ మోటార్ సైకిల్ తెఫ్ట్ కింద పూతలపట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన ప్రసాద్ కేసు నమోదు చేశారు.

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాల వివరాలు.స్ప్లెండర్ ప్లస్ 21, పల్సర్ 7, యూనికాన్ 4, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్లు 4, హీరో గ్లామర్ 11, హోండా షైన్ 2, ఫ్యాషన్ ప్రో 1, మొత్తం 50 వాహనాలను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ముద్దాయిని చాకిచెక్కగా పట్టుకొని వాహనాలను రికవరీ చేసినందుకు, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఐపిఎస్, పోలీసు సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా దూదేకొండలో మధ్యాహ్నమయ్య స్వామి సరిగెత్తు



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ మండలంలోని దూదే కొండ గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి పీర్ల చావడిలో కొలువు తీరిన పీర్లు అందులో భాగంగా సోమవారం మధ్యాహ్నమయ్యా సరిగెత్తి అంగరంగ వైభవంగా భాజా భజంత్రీలు నడుమ, భక్తుల నడుమ జరిగింది మొదటగా మొక్కుబడులు ఉన్నవారు కాయ,చక్కెర, కర్పూరముతో స్వామివారికి ముడుపులు చెల్లించి స్వామి అనుగ్రహ పొంది తమ భక్తపార్వశాన్ని చాటుకున్నారు. అనంతరం పూలదండలతో కొత్త పాగాలతో,కొత్తగా గొడుగులు, తొట్టాన్లు స్వామివారికి చేయించారు.మొక్కుబడి ఉన్నవాళ్లు, స్వామివారి అనుగ్రహపొంది సంతానం అయినవాళ్లు తమ పిల్లలు ఎంతబరువు వుంటారో, అంత బరువుతో చక్కెర తూకంవేసి ఆచక్కెరను స్వామివారికి (ముజేవర్లకు) సమర్పిస్తారు. ఈయొక్క సంబరాన్ని తిలకించేందుకు రాజంపేట, బెంగళూరు, కడప, మరియు ఇతర ఇతరాల ప్రాంతాల నుండి వచ్చి స్వామివారి అనుగ్రహపొంది పీర్ల దేవుళ్ళ అనుగ్రహ పొందారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముజుర్ రెహమాన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రజలు పారిశుధ్య పరిరక్షణకు సహకరిమచేలా అధికారులు వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. సోమవారం ఆయన పట్టణంలో పారిశుధ్య పనులపై పురపాలక కార్యాలయం నందు కమిషనర్, పారిశుధ్య విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువలు యందు మురికి తీయుటకు కావలసిన అంచనాలను తయారు చేయాలని ఆదేశించారు. పారిశుధ్యానికి ఉపాయోగించే వాహనాల పరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ఇంటింటి కసువు సేకరణ ఖచ్చితంగా జరగాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన కాలువలను ఆక్రమించిన ప్రాంతాలను పరిశీలించాలని కమిషనరుకు సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని, అవగాహన కార్యక్రమాలు జరపాలని తెలిపారు. పట్టణంలో హోటళ్లు రెస్టారెంట్లలో అమ్మకం జరిగే ఆహారాల నాణ్యతపై ప్రతిరోజూ తనిఖీ చేయాలని సూచించారు.



## అంబేద్కర్ గురుకులం విద్యార్థులకు తక్షణమే తాగునీరు సౌకర్యం కల్పించాలి

### -ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం కల్పించకపోవడం అంబేద్కర్ గురుకుల అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు పేర్కొన్నారు.సోమవారం లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ గురుకులం పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ గురుకులం పాఠశాలలో దాదాపు 450 మంది విద్యార్థులు చదువుతుంటే కనీసం త్రాగునీరు అందించలేని పరిస్థితులలో అంబేద్కర్ గురుకులం సిబ్బంది ఉన్నారని, విద్యార్థులు త్రాగునీరు కొనుక్కునే పరిస్థితి రావడం అంబేద్కర్ గురుకుల సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం మరమ్మతులకు లక్ష 16 వేలు నిధులు మంజూరైనప్పటికి మరమ్మత్తులు చేయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అని ఆయన అన్నారు. అంబేద్కర్ గురుకులం పాఠశాలను ప్రజా సంఘాలు కానీ,విద్యార్థి సంఘాలు కాని సందర్శించాలంటే జిల్లా కలెక్టర్ గారి అనుమతి తీసుకురావాలని అనుమతించకపోవడం దారుణమైన అంశమని, 2023-24 విద్యా సంవత్సరంలో దాదాపు 18 మంది 10 వ తరగతి విద్యార్థులు ఫెయిల్ అవ్వడం అంబేద్కర్ గురుకుల సిబ్బందికి దళితుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.తక్షణమే జిల్లా స్థాయి అధికారులు స్పందించి త్రాగునీరు సౌకర్యం కల్పించాలని నిర్లక్ష్య సిబ్బందిపై చర్యలు తీసుకొని విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు ఎర్రగుడి నాగశేసు,మండల కన్వీనర్ బిరుదు వరప్రసాద్, మండల కో కన్వీనర్ గంపల రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.



# దాహార్తి తీర్చండి

**- జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మను కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**- శింగనమల నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి వినతి**

**- సానుకూలంగా స్పందించిన జెడీ చైర్ పర్సన్ గిరిజమ్మ**



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** తమ నియోజక వర్గంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కోరారు. ఈ మేరకు జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మను ఆమె ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. శింగనమల నియోజక వర్గంలో ఎక్కడెక్కడ తాగునీటి సమస్య ఉందో తెలుపుతూ గిరిజమ్మకు వినతిపత్రాన్ని అందించారు. ముఖ్యంగా బుక్కరాయసముద్రం, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే శ్రావణి పేర్కొన్నారు. ఇదే అంశానికి సంబంధించి ఇటీవల జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలోనూ చర్చించినట్లు గుర్తు చేశారు. అయినా సమస్య పరిష్కారంపై ఆర్.డబ్ల్యూ. ఎస్. అధికారుల నుంచి కనీస స్పందన లేదని శ్రావణి ఆరోపించారు. ఈ నేపథ్యంలో జెడ్పీ నిధుల నుంచి రిజర్వ్ డ్ నియోజక వర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని గిరిజమ్మను ఎమ్మెల్యే శ్రావణి కోరారు. అందుకు జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ సానుకూలంగా స్పందించారు.

## శ్రీనివాస శంకర్ నేత్రాలయం పునః ప్రారంభానికి కృషి చేస్తున్న డీకే చైతన్య



**ఐరాల సూర్య వాస్తవం:** ఐరాల మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు ఎం మహేష్ మాట్లాడుతూ,ఎన్నో లక్షల మందికి కంటి పరీక్షలు శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తూ, 2009 వ సంవత్సరంలో ప్రారంభమైనప్పటి నుంచి లక్షలాదిమంది ప్రజలకు ఉచితంగా అత్యాధునిక సేవలందించిన శ్రీనివాస్ శంకర్ నేత్రాలయం కొన్ని రాజకీయ కారణాలతో గత ప్రభుత్వం వలన తమ సేవలను నిలిపివేసిన విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం శ్రీనివాస్ శంకర్ నేత్రాలయాన్ని పునః ప్రారంభించడానికి స్వర్గీయ డీకే ఆదికేశవవులు నాయుడు మనవరాలు,జనసేన యువ నాయకురాలు డీకే చైతన్య విశిష్ట%శీ%ఘా కృషి చేస్తున్నారు.శంకర్ నేత్రాలయం తిరిగి ప్రారంభించడానికి ఆ సేవలు కొనసాగించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి డీకే చైతన్య చర్చించినట్లు తెలిసింది.ఇది అభినందనీయంఘా మహేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో లక్షల మందికి కంటి చూపు అందించే శంకర్ నేత్రాలయం లాంటి గొప్ప సేవా దృక్పథంతో కూడిన సంస్థ తిరిగి ప్రారంభించాలనుకోవడం సంతోషకరం అని తెలిపారు. ఈ మహత్కర కార్యక్రమానికి పూనుకుని కృషి చేస్తున్న జనసేన నాయకురాలు డికె చైతన్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అతి త్వరలో శంకర్ నేత్రాలయం పునః ప్రారంభించి తన అద్భుతమైన సేవలను లక్షలాది మంది ప్రజలకి అందించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా జనసేన పార్టీ నాయకులు మహేష్ తెలిపారు.

## నియోజకవర్గాన్ని మరో శ్రీసిటీ చేయడమే నా ధ్యేయం

**- ఎమ్మెల్యే డాక్టర్ థామస్.**

**పాలసముద్రం సూర్య వాస్తవం:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కార్ల విడిభాగాల తయారీ కోసం కొరియా దేశానికి చెందిన కే.ఏ.వి గ్లోబల్ వెంచర్ సంస్థ సీఈవో యంగ్ డే నౌన్ విడిభాగాల తయారీ పరిశ్రమ నెలకొల్పడానికి ఆసక్తి చూపుతున్నట్లు గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. రానున్న రోజుల్లో మరింత పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు తీసుకో రావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే నా ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు.



## బియ్యం అక్రమ రవాణా పై సమగ్ర విచారణ జరపాలి

**-జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ డిమాండ్**



గూడూరు సూర్య వాస్తవం:ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ రవాణా పై సమగ్ర విచారణ చేపట్టాలని నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడంతో పాటుగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై జనసేన పార్టీ నాయకులు పలు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు కేంద్రంగా గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా చెన్నైకు రేషన్ బియ్యం యాధేచ్ఛగా తరలిందని అందుకు పలు శాఖల అధికారులు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించడం తో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో సూత్రదారులైన స్మగ్లర్లు,అధికారుల గుట్టు రట్టు కావాలంటే సమగ్ర విచారణ జరగాలని అందుకు సంభందించి ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో జనసేన పార్టీ నాయకులు నాగార్జున, సాయి కిరణ్, వేణు, సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ప్రజాప్రతినిధుల సభలో పాల్గొన్న ఎమ్మెల్యే





**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** అలంపూర్ నియోజకవర్గంలో వాల్మీకి ప్రజా ప్రతినిధుల సన్మాన సభ సోమవారం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం. ఆదోని ఎమ్మెల్యే.డాక్టర్ పార్థసారథి మరియు యువ నాయకుడు.గుమ్మనూరు ఈశ్వర్. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ. ఆంధ్ర రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో బీసీలంతా ఏకమై నమ్ముకున్న పార్టీ కోసం ఓటు వేసి తమ నాయకులను ఎన్నుకున్నారు ఆంధ్ర తో పాటు తెలంగాణ రాష్ట్రం లోని లీకులందరూ ఏకమై రాబోయే రోజుల్లో కూడా ఐక్యతతో ఉంటే మన జాతి కోసం. మనమందరం కలిసికట్టుగా ఉంటూ సొంత అన్నదమ్ముల సమస్యలు వస్తే మనందరి మనమే పరిష్కరించుకొని మీరు రాష్ట్రంలో బలపడాలన్నారు కలిసికట్టుగా ఉంటే.ఏదైనా సాధించుకోవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. వాల్మీకి సోదరులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళ మృతి పై ఆందోళన

**శ్రీరంగరాజపురం సూర్య వాస్తవం:** శ్రీరంగరాజపురం మండలం సీకేపురం గ్రామానికి చెందిన దేవిక(57) ఆదివారం చనిపోగా. ఆమెను హత్య చేశారని గుర్తు తెలియని వ్యక్తి 100కు ఫోన్ చేసి చెప్పాడు. ఎస్ఐ రాజకుళ్లాయప్ప కేసు నమోదు చేసి పోస్టుమార్టం చేయాలని చెప్పడంతో గ్రామస్థులు రోడ్డుపై మృతదేహాన్ని ఉంచి నిరసన తెలిపారు. ముందుగానే అనారోగ్య సమస్యలు ఉన్న ఆమెను ఆవు తన్నడంతో మృతి చెందినట్లు చెప్పారు.



## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై పోలీసుల తక్షణ చర్యలు

**-నిందితుడిపై ఫోక్సో, ఎస్సీ ఎస్టీ యాక్టుల కింద కేసు నమోదు**

**-.నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు**

**- అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి**

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):**నార్పల మండల కేంద్రంలో ఓ మైనర్ బాలిక పట్ల జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు నాగరాజు అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. నిన్న మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనపై నార్పల పోలీసు స్టేషన్లో నిన్ననే ఫోక్సో మరియు ఎస్సీ ఎస్టీ యాక్టు కింద కేసు నమోదు చేశామని అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి తెలిపారు. అంతేకాకుండా... నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని... ఇలాంటి ఘటనలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు.

## గంగమ్మ తల్లి హుండీ లెక్కింపు

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం** :మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి హుండీ ఆదాయం 2,83,655 వచ్చినట్లు ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం గంగమ్మ తల్లి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఉండి ఆదాయం నాలుగు వారాలకు సంబంధించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.



## మహాభారతంలో సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన విదేశీయులు.

**పాలసముద్రం సూర్య వాస్తవం:**కొందరు విదేశీయులు హిందూ సంప్రదాయ వేషధారణలో మహాభారతంలో సందడి చేశారు.ఈ ఘటన మండలంలోని బలిజకండ్రిగ శ్రీ ద్రౌపతమ్మ అమ్మవారి మహాభారతం ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి బకాసుర వధ నాటకంలో కళాకారులతో కనిపించారు.కొందరు జర్మనీయులు తమిళ,ఆంధ్రలో పర్యటనకు వచ్చారు.జర్మనీ దేశస్థులు ఆదివారం మండలానికి రాగా హిందూసంప్రదాయం ప్రకారం మహాభారతం జరుగుతుందని తెలుసుకొని జర్మనీ యువతీ యువకులు చీర,పంచకట్టులో హాజరయ్యారు.ఈ సందర్భంగా వాళ్లు కళాకారులతో డాన్సులు వేసి ఫోటోలు దిగారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 106 పిటీషన్లు

### - ప్రజల నుండి పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీలు

**అనంతపురం క్రైమ్ సూర్య వాస్తవం:**జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండి 106 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణులు ప్రజల నుండి పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీలు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

## దళిత మహిళకు రక్షణ కల్పించండి...

**అనంతపురం టౌన్ సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు. కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో నివాసముంటున్న దళిత ఎస్సి మాదిగ. టీ. లక్ష్మీదేవి డబ్ల్యూ ఓ టి వెంకటేశు లు నివాసం ఉంటున్నారు. భర్త వికలాంగుడు రెండు కాళ్లు సరిగా లేవు. నడవలేని స్థితిలో ఉన్నాడు. అలాంటి కుటుంబం పై అదే గ్రామానికి చెందిన అగ్రకులాల వాళ్లు నిత్యము కుల వివక్ష త కు,గురిచేస్తూ భౌతికంగా దాడి చేస్తున్నారు. ఇం దుకు ప్రధాన కారణం. ఎస్సీ వాళ్ళు బీసీ కాలనీ కి దగ్గరగా ఉన్నందున. మీరు మా కాలనీలో ఉండేందుకు వీల్లేదని హుకుం జారీ చేస్తూ. కుల వివక్షత చూపుతున్నారు. గతంలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీస్ వారు ఎఫ్ ఐ ఆర్ 31 /2024నమోదు చేయడం జరిగింది. తర్వాత కూడా వేధింపులు ఆపకుండా, మానసిక వేదనకు గురి చేస్తూ, వికలాంగుడైన వెంకటేష్ మూడు చక్రాల బండిని ధ్వంసం చేస్తూ, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు గురి చేసినారు.
ఈరోజు ప్రజావాణి పరిష్కార వేదికలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి, రామన్న. ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు రామాంజనేయులు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినాము. ఈ విషయంలో ఈ విషయంలో కలెక్టర్ గారు స్పందిస్తూ బైండోవర్ చేసి బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని. ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నాగేష్. ఓబులేస్ జై భీమ్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ వారిచే ప్రత్యేక లాబొరేటరీ ఏర్పాటు

### - టీటీడీ ఈవో

**తిరుమల సూర్య వాస్తవం:** తిరుమలకు ప్రతిరోజు శ్రీవారి దర్శనార్థం విచ్చేసే వేలాదిమంది భక్తులకు టీటీడీ అందిస్తున్న అన్న ప్రసాదాల ముడి సరుకులు ఎఫ్ఎస్ఎస్ఏఐ వారి సహకారంతో మరింత నాణ్యతతో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఈవో అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా)సహకారంతో తిరుమలలో అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు.తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో సోమవారం ఎఫ్ఎస్ఎస్ఏఐ, టీటీడీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, తిరుమలకు విచ్చేసే భక్తులకు అందించే ఆహార పదార్థాలలో వినియోగించే ముడి సరుకులను వివిధ టెండర్ల ద్వారా టీటీడీ కొనుగోలు చేస్తోందన్నారు. వీటి నాణ్యతను పెంచేందుకు అత్యాధునికమైన పరిశోధన కేంద్రంను ఎఫ్ఎస్ఎస్ఏఐ సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీటీడీ కొనుగోలు చేస్తున్న వివిధ ముడి సరుకులు అత్యంత నాణ్యతతో ఉండడానికి గాను, వాటిని పరీక్షించేందుకు తిరుమలలో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ లేబరటరీ (ఆహార ప్రయోగశాలలో )మరింత పారదర్శకంగా నాణ్యతను పరిశీలించే దుకు వీలవుతుందన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న జల ప్రసాదం యొక్క నాణ్యత, వంటశాల లను ఎప్పటికప్పుడు పరీక్షించడం జరుగుతోందన్నారు. ముడి సరుకుల కొనుగోలుకు సంబంధించి ఎస్ఓపిని తయారు చేయాలని జేఈవో ను ఆయన



కోరారు.భక్తులకు అందించే అన్న ప్రసాద భవనంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలో ప్రత్యేకంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు అవస రమైన స్థలాన్ని ఇవ్వాలని జేఈవోను ఆదేశించారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో శ్రీ కమలవర్ధన్ రావు ఆదేశాల మేరకు, ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు ఈ సందర్భంగా తిరుమలలో భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాలు, జల ప్రసాదం తదితర అంశాలపై జాగ్రత్తలను, అదేవిధంగా నాణ్యత పెంచడానికి అవసరమైన సూచనలను ఈవోకు వివరించారు.ఈ సమావేశంలో జేఈవో శ్రీమతి గౌతమి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అండ్ ఫాస్ట్ ట్రాక్ నోడల్ అధికారి శ్రీ రవీంద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి శ్రీ బాలు నాయక్, టీటీడీ సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి - రమేష్ రెడ్డి

**చౌడేపల్లి సూర్య వాస్తవం:** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి మండలాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి (చిట్టి) అన్నారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి (బాబు) ఆదేశాల మేరకు ఆయన సోమవారం స్థానిక మండల పరిపాలన భవనంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖ అధికారులతో మండలంలోని సంబంధిత శాఖ కార్యక్రమాలపై సమీక్షించారు.నిరుపేద,పేదలందరికీ గృహ నిర్మాణం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు అధికారులు



అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పంజాని పల్లి బాబు నాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి కళ్యాణ్, పరమేష్, గిరి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ

**ఖాజీపేట సూర్య వాస్తవం:** అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో "విద్యా జ్యోతి" కార్యక్రమంలో భాగంగా ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాల గ్రామపంచాయతీ "కొత్త పుల్లూరు యానాది కాలనీ" మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సోమవారం రోజున ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన "మాదె గురుశంకర్ రెడ్డి" (అగ్నిమాపక శాఖ ఉద్యోగి) గారి ఆర్థిక సహాయంతో 50 మంది పేద విద్యార్థులకు పలకలు, బలపాలు ,రాత పుస్తకాలు, పెన్నులు పెన్సిల్స్, రబ్బర్లు, మెండర్లు మొదలగు విద్యాసామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పశు వైద్యాధికారి "బాబు రామచంద్ర" మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి విద్యాసామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషంగా విషయమని, అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి గురువులు చెప్పిన విధంగా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వాగ్దాడం శివశంకర్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ కార్యదర్శి వేములూరి మాలకొండయ్య ఆచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకర్ బాబు మారం ప్రతాప్, నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ నరేష్ సుబ్బరాయుడు పాల్గొన్నారు





